

# కర్నూలు | నంద్యాల వార్త



8 అక్టోబరు, 2022 శనివారం పేజీలు 4


## జలదారలతో నాగార్జునుడి చెంతకు కృష్ణమ్మ..



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్07,ప్రభాతవార్త :** శ్రీశైలం గంగమ్మ చెంత జలదారలతో నాగార్జునుడి చెంతకు కృష్ణమ్మ పరవళ్ల త్రొక్కుతు ముందుకు సాగిపోతుంది. వాగులు,వంకలను సైతం కలుపుకుంటూ పరుగులిడుతుంది.ఈ జలసవ్వడులను అశ్వాదిస్తూ సందర్శకులు మంత్రముగ్ధులౌవుతున్నారు.శ్రీశైలం జలశయంకు ఎగువ నుండి అత్యదిక క్యూసేక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు దిగువకు నీటిని సాగనంపుతున్నారు. అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్ది పెరుగుతుంది. శ్రీశైలం 5 రెడియల్ క్రస్టిగేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి ఇంజనీర్లు స్పిల్‌వే గుండా 1,39,915 క్యూసేక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 45,763 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 42,070 క్యూసేక్కుల నీరు,హంద్రి నుండి 117 క్యూసేక్కుల నీరు మొత్తం 87,950 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.8450 టియంసిలుగా నమొదు అయింది. వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 35,315 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,664 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. వచ్చిచేరుతున్న వరద నీటిని అంచన వేస్తు జలశయం రెడియల్ క్రస్టిగేట్ల సంఖ్యాను పెంచే అవకాశం ఉంది.

## పోలీస్‌శాఖకు..
## మంచిపేరుతేవాలి

**: జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, ఉద్యోగ నిర్వహణలో మంచిపేరు తీసుకురావడంతో పాటు జీవితంలో ఇంకా ఎన్నెన్నో పథకాలు సాధించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అకాంక్షించారు. అల్ ఇండియా పోలీస్ క్రీడలు సిఐఎస్ఎఫ్ నిర్వహించిన నంద్యాల నుండి ఆంధ్రప్రదేశ్ తరుపున సెప్టెంబర్ 19 నుంచి 24వ తేదివరకు న్యూఢిల్లీలో జరిగిన పోటీల్లో పాల్గొని బ్రోంజె, సిల్వర్ మెడల్ సాధించిన నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న షెక్ మహాబూబ్‌బాష, పిసి 3869, షెక్ పర్వతుల్లా పిసి 3942లను అభినందించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పురుడు పోసుకున్న జన్మస్థలాన్ని, చదువుచెప్పిన గురువులకు, మీరు పనిచేసే ఉద్యోగంలో కూడ నీతి నీజాయితీగా పనిచేసే పోలీస్‌శాఖకే మన్ననలు పొందేలా ఉండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు సిఐలు ప్రభాకర్‌రెడ్డి, నరసింహులు, ఇస్మాయిల్, కృష్ణయ్యలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా మాలమల్లేశ్వర స్వామి రథోత్సవం..!

**ఆలూరు/హోళగుంద, అక్టోబరు 7,ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలంలో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్యను ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం సాయంత్రం అశేష భక్తజనుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆద్వర్యంలో ఉదయాన్నే సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాలమల్లేశ్వర ఉత్సవమూర్తులకు వేదపండితులు మంత్రోచ్చరణల మద్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం వ్రతాంగ హోమం,ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని స్థానిక ఎదురు బసవన్న గుడి వరకు భక్తులు లాగారు. రథోత్సవం లాగడానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోటీపడ్డారు. రథోత్సవం తిలకించడానికి ఆంధ్ర,కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్నిఏర్పాట్లు కల్పించారు. రథోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో ఎస్ఐలు అబ్బుల్‌జహీర్, విజయ్‌కుమార్,రామానుజులు,మల్లికార్జునలు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు,భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అహోబిలంలో జలపాతంతో అకట్టుకుంటున్న దృశ్యాలు..



**నంద్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నందాౣల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం అటవీ ప్రాంతంలో ఉంది గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అటవీప్రాంతంలో ఉన్న నీరంతా ఒక్కసారిగా జలపాతంలా ఉరకలు వేయడం ఆప్రాంత ప్రజలకు కనువిందు వేడుకగా ఉంది. కొండలపై పడిన జోరువానతో పై నుంచి ఉధృతంగా నీరు కిందకిదూకుతూన్నాయి. కొండల నుంచి నీరు జాలువారుతున్న దృ శ్యాలు భక్తులను ఆప్రాంత ప్రజలను ఆకట్టు కుంటున్నాయి. గత కొద్దికాలంలో ఇటువంటి వర్షాలు కురియడంతో ఆప్రాంతంలో నీరు వరదలా వచ్చి జలపాతంలా దూకుతూ అందరిని అకట్టుకుంటున్నాయి. అహోబిలం అడవుల నుంచి ప్రారంభమయ్యే బవనాశి నది కూడ జలకళను సంతరించుకుంది. గత కొద్దిసంవత్సరాలుగా బవనాశినది నీరులేక వెలవెలపోతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు నదిలో కూడ నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడం ఆప్రాంతంలో ఉన్న జంతువులకు తాగునీటి సమస్య కూడ తీరినట్లయింది. నీటి కోసం జంతువులు ఈప్రాంతంలో బయటకు వచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈవర్షం రాకతో జంతువులకు తాగునీటి సమస్య కూడ తీరినట్లయిందని

## ఘనంగా
## పోలీసు సంక్షేమ దినోత్సవం..

**: సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ..**

**కర్నూలు క్రైమ్, అక్టోబర్, 07, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఎపి డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వుల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు సంక్షేమ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పోలీసుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పదవిరమణ రిటైర్డ్ సాధారణ కోవి డ్ అనారోగ్యం ప్రమాదం ఇతర కారణాలతో మృతి చెందిన పోలీసు కుటుంబాలతో పోలీసు సంక్షేమ దినోత్సవం గురించి తెలియజేశారు.పోలీసు కుటుంబాలకు రావలసిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఫ్యామిలి బెనిఫిట్స్ జిపిఎఫ్ లీవ్ నగదు జిఐఎస్ పెండింగ్ బిల్స్ ఎపిజిఎల్ఐ భీమా భద్రత పెన్షన్ తదితర బెనిఫిట్స్ పొందని వారు ఎస్పీ దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలను నేరుగా విన్నవించుకున్నారు. రావలసిన బెనిఫిట్స్ గురించి పెండింగ్ గల కారణాలను డిపిఓ కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలున్నా జిల్లా పోలీస్ కార్యాయంకు వచ్చిజిల్లా ఎస్పీని నేరుగా వచ్చి కలిసి తమ సమస్యలను తెలియజేస్తే పరిషరిస్తానని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి స్పెషల్ బ్రాంచ్ సిఐ లక్ష్మయ్య ఆర్ఐ సురేంద్రారెడ్డి బాధిత పోలీసు కుటుంబాల వారు తదితరులు పాల్గొన్నారు.





## "వామ్మో పందులు ..!"

- గ్రామాల్లో విచ్చల విడిగా తిరుగుతున్న పందులు
- పందుల తరలింపుపై అధికారుల మీనమేషాలు
- గ్రామ పరిసరాల్లో పంటలను నాశనం చేస్తున్న పందులు
- మరోవైపు వీధుల్లో అపరిశుభ్రతకు కారణమవుతున్న పందులు
- ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకోని యంత్రాంగం
- మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు ..
- ఇంత పెద్ద వ్యవస్థ.. కొద్ది మంది పందుల నిర్వాహకులను నియంత్రించలేని వైనం

2లో

**కొలిమిగుండ్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** గ్రామాల్లో పందుల బెడదపై పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పందుల నిర్మూలన చేపట్టాలని, ఓవైపు జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఆదేశిస్తున్నా.. కొలిమిగుండ్ల మండలంలో కిందిస్థాయి అధికారులు మాత్రం తమ నిర్లక్ష్యం వీడడంలేదు. పందుల విచ్చలవిడితనంతో గ్రామ పరిసరాల్లోని పంటలు నాశనం అవుతున్నా, గ్రామాల్లో రోగాలు ప్రబలుతున్నా అధికార్లల్లో మాత్రం చలనం కనపడటంలేదు. స్థానిక పంచాయతీ అధికారులు, గ్రామ స్థాయి నాయకులకు మామూళ్ల పర్వం కొనసాగుతుండటం వలనే పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామస్థాయి మొదలుకొని, మండల స్థాయి, జిల్లా స్థాయిలో ఇంత పెద్ద ప్రభుత ్వ వ్యవస్థ వున్నా కేవలం కొందరు పందుల నిర్వాహకులను నియంత్రించలేక పోవడం సిగ్గుచేటు. కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో అటు రైతులకు ఇటు ప్రజలకు పందుల బెడద అధికంగా మారిందని అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా పలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. గతంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకవెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామాల్లో పందులను తరలించాలని ఆదేశించారు. అవసరమైతే అధికారులు కఠినచర్యలు చేపట్టి పందుల బారి నుండి





రైతులను, ప్రజలను కాపాడాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు అయా శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యత తీసుకొని పందులు ఏరి వేయాలని సూచించారు. అయినా కూడా అధికారుల్లో ఎటువంటి చలనం కలగలేదు. ఆ తర్వాత కొద్ది కాలనికి పత్రికల్లో వచ్చిన కథనాలకు ఒక మండల స్థాయి అధికారి పందులను తరలిస్తున్నట్లు నోటీసులు, తరలింపు అంటూ హడావుడి చేసి తూచ్ అనిపించారు. పందులు తరలించినట్లు ఉన్నతాధికారులకు నివేదికలు ఇవ్వడం తప్ప చేసింది శూన్యం. ప్రజలు కట్టే పన్నులతో ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న అధికారులు, ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## రాళ్లగుట్టలో పరిశ్రమల పంటలు..

**కర్నూలు, అక్టోబర్, 06, ప్రభాతవార్త :** ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శ్రీశైలం డ్యాం ముచ్చుమర్రి నుండి దాదాపు 57 కిలోమీటర్లు పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా తీసుకుని వచ్చే కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సహకారంతో సాధించడం జరిగింది.

2లో



## సంక్షేమ పథకాలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యం : సజ్జల,బుగ్గన

**: గ్రామా సచివాలయం, అర్బన్‌సెంటర్ ప్రారంభం**



**ఎమ్మిగనూరు అక్టోబర్ 07 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ రెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన్నరాజేంద్రనాథ్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు పర్యటనలో భాగంగా మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో ఎమ్మెల్యే ఎర్రకోట చేన్నకేశవరెడ్డి, ఎంపి డాక్టర్ సంజీవకూ మార్‌ల ఆధ్వర్యంలో సజ్జల రామకృష్ణ రెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిలను స్వాగతం పలికారు. అదేవిధంగా గ్రామంలో రూ 40లక్షలతో నిర్మించిన గ్రామా సచివాలయని ప్రారంభం చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలోని సాదికన్ దగ్గర్ రూ 80లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను వారి చేతులమీదుగా ప్రారంభించారు. ఉప్పర శ్రీరామ కాలనీలో రూ 35లక్షలతో ట్రాన్స్‌ఫార్ంరలను ఏర్పటును పరిశీలించారు. మాచాని సోమప్ప మెమోరియల్ నందు కార్యకర్తల సమావేశంలో సజ్జల, బుగ్గన్నలు కార్యకర్తలను ఉద్యేశించి వారు మాట్లాడుతూ ప్రజలుకు ముఖ్యమం త్రి అన్ని విదాలుగా సౌకర్యలు అందించేదకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా సచివాలయం ద్వారా ఎక్కడ అవినితి లేకుండా నేరుగా వారి పనులును చేసుకోవచ్చని దీనివల్ల అవినితి జరగడం లేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోటేశ్వర రావు, ఆర్డీఓ రామకృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, మండల నాయకులు బసిరెడ్డి, రాష్ట్ర వీరశైవ లింగయూత కార్పోరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్, మునిసిపల్ చైర్మన్ రఘు, మునిసిపల్ వైస్‌చైర్మన్ నజీర్‌హ్మాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆనకట్టను సందర్శించిన జిల్లా కలెక్టర్

**- ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదేశాలు జారీ**

**బండిఆత్మకూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** బంగాళాఖతంలో అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల గత ఐదు రోజుల నుంచి నంద్యాల జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నారు. దీంతో బండిఆత్మకూరు మండలం మీదుగా ప్రవహించే కుందూనదిలో నీటి ప్రవాహం రోజు రోజుకు పెరుగుతుంది. భారీవర్షాలకు తోడు ఎగువ నుంచి వచ్చే వరదల వల్ల వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకుంది. అక్కడి నుంచి గాలేరు ద్వారా 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తద్వారా సంతజూటూరు పికప్ అనకట్ట వద్ద కందూనది తీవ్ర ఉగ్రరూపం దాలుస్తుంది. కుందూనదిలో వరదప్రవాహా ఉధృతికారణంగా సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతరాత్రి కురిసిన భారీవర్షాలకు తోడు కుందూనది ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఇప్పటికే కుందూపరివాహాక పంటపొలాలు నీటమునిగి రైతులు అందోళన చెందుతున్నారు. వేలరూపాయల పెట్టుబడి పెట్టి పంటపొలాలు నీటమునగడంతో రైతులు అందోళన చెందుతున్నారు. శు క్రవారం కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ సంతజూటూరు పికప్ అనకట్టను సందర్శించి కుందూనది యొక్క ఉధృతిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కుందూనది ఉధృతంగా ప్రవహిస్తుందని నదివెంట ఉన్న గ్రామాలు, లోతట్లు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జాలర్లు జాగ్రత్తగా ఉండాలని పికప్ అనకట్ట వద్ద ప్రమాదహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కంచె ఏర్పాటు చేయాలని తహాశీల్దార్ ఉమారాణికి అదేశాలు జారీచేశారు. వరద సమయంలో పికప్ అనకట్ట వద్ద లస్కర్లను విఆర్ఎలను కాపాల ఉంచాలన్నారు. పరిసర ప్రాంతాల్లో ఏవరు తిరుగకుండా జాగ్రత్తలు



తీసుకోవాలన్నారు. మండలంలోని ఈర్నపాడు గ్రామం వద్ద పోతులవాగును పరిశీలించి అనంతరం బండిఆత్మకూరు గ్రామం వద్ద ఉన్న మద్దిలేరు వాగును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు, జలవనరుల శాఖ ఇఇ తిరుమలేశ్వర్‌రెడ్డి, కెసి ఎఇ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ వాసుదేవగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జోడోయాత్రను..
## జయప్రదం చేద్దాం

**- కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి శైలజానాథ్**

**ఆదోని రూరల్,అక్టోబరు 7,ప్రభాతవార్త :** కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన (భారత్ జోడోయాత్ర)పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి శైలజానాథ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో కొనసాగుతుందని ఈ నెల 18న ఏపిలోని ఆలూరు నియోజకవర్గం చత్రగుడి మీదుగా మొదలవుతుందన్నారు. 19వ తేదీన ఆదోని నియోజకవర్గం చాగి గ్రామం నుండి యాత్ర మొదలై పట్టణంలోకి చేరుకుని శ్రీనివాస్‌భవన్ కూడలి నందు యాత్ర నుద్దేశించి మాట్లాడతారన్నారు. ఆర్ట్స్ కళాశాల మీదుగా అరెకల్ నుండి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి చేరుకుంటారన్నారు. అక్కడి నుండి మంత్రాలయం మీదుగా కర్ణాటకలోని రాయచూర్‌కు చేరుకుంటారన్నారు. యాత్రకు భారీ సంఖ్యలో ప్రజలు తరలించాలని నాయకులకు సూచించారు. సమావేశంలో మాజీ కేంద్రమంత్రి జెడి శీలం,నాయకులు కొప్పల రాజు,మాజీ ఎమ్మెల్సీ రాజు,జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు, ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప,నాయకులు దిలీప్‌దోక,మారుతి, వీరేష్, మద్దిలేటి,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నాడు నేడు కార్యక్రమాలతో పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి

**- ఎంపీ, ఎమ్మెల్యే**

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంచలన నిర్ణయాలు తీసుకొని తనదైన మార్కుపాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థను కారొ ్పరేట్ వ్యవస్థలకు దీటుగా తిరి ్చదిద్దాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ పాలనను, ప్రస్తుత ప్రభుత్వ పాలనను స్పష్టంగా అంచనా వేసుకునేలా ప్రజలు నేరుగా తమ కళ్ళతో నేరుగా చూసి అర్థం చేసుకునేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ఇది ప్రజాప్రభుత్వం అనేలా ముందుకు సాగుతున్నారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే



హాఫీజ్‌ఖాన్, ఎంపీ సంజీవ్‌కుమార్‌లు రూ. 94 లక్షలతో కెవిఆర్ కళాశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని ముఖ్యమంత్రిని కొనియాడారు. కెవిఆర్ కళాశాల అభివృద్ధి కోసం ఏవరు కృషిచేయలేదని కేవలం జగనన్న ప్రభుత ్వంతోనే సాధ్యమయిందన్నారు. పాఠశాలల రూపురేఖలు మార్చడంతో నూతన ఒరవడిని సృష్టించిన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో ఉన్న పాఠశాలల స్వరూపానికి ఇప్పుడున్న పాఠశాలల స్వరూపానికి తేడా స్పష్టంగా ప్రజలకు అర్థమయ్యేలా చేసి చూపించారని కర్నూలు శాసన సభ్యులు హాఫీజ్‌ఖాన్, ఎంపీ సంజీవ్‌కుమార్‌లు అన్నారు. కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న మిలాద్ ఉన్‌నబి వేడుకలు..

## - మహ్మద్ ప్రవక్త యొక్క విశిష్టతనే మిలాద్ ఉన్ నబి వేడుకలు
## - సమసమాజం శాంతి కోసం శ్రమించిన మహ్మద్ ప్రవక్త
## - శాంతి మార్గంలోనే హితబోధనలు చేసిన మహ్మద్‌ప్రవక్త



**కౌతాళం, అక్టోబర్07, ప్రభాతవార్త ;**
సమాజాన్ని ప్రభావితం చేసి సంఘంలోని దురాచారాలను ఖండించి సంఘాన్ని సంస్కరించేందుకు అనేక మంది 1,85,000 ప్రవక్తలు మరియు మహానీయులు వచ్చారు. చిట్టచివరి అంతిమ దైవ ప్రవక్త మహ్మద్ ప్రపంచవ్యాప్తంగా ఖండాలకు ఖండాల ప్రజలను విశ్వవ్యాప్తంగా సర్వజనినమైన మానవ విలువలు, నైతికత, ప్రేమ, సౌభాతృత్వం సమానత్వం మొదలగు 70 శాతం ప్రజల జీవితాలను ప్రభావితం చేసిన వారిలో మహాప్రవక్త మహమ్మదుల వారు ఒకరు. ఎవరి నైతికత అత్యుత్తమంగా ఉంటుందో ఆ వ్యక్తి సృష్టికర్త అల్లాహ్ కు అత్యంత ప్రియతముడు (బుఖారి గ్రంథం) అని పలికిన దైవ ప్రవక్త మహ్మద్ తన జీవితంలో అత్యుత్తమ నైతిక విలువలను ఆచరించి, స్థాపించి ప్రపంచానికి ఆదర్శప్రాయుడయ్యారు. అందుకే ప్రవక్త జననం మానవాళికి 'శుభోదయం' అయ్యింది. ప్రవక్త మక్కాలో జన్మించారు. ప్రవక్త జన్మదినోత్సవాన్ని ముస్లింలు 'మిలాద్ ఉన్ నబీ'గా జరుపుకుంటారు. కేవలం బోధనలతోనే నైతిక విలువలను సమాజంలో పాదుకొల్పడం సాధ్యం కాదు. బోధకుడు ఆ విలువలను స్వయంగా ఆచరించి ఆ విలువల పునాదులపై సత్సమాజాన్ని, సర్వోత్తమ వ్యవస్థనూ స్థాపించాలి. ప్రచారానికి దాని పరిరక్షకుడు అన్ని చర్యలూ తీసుకోవాలి. దైవ ప్రవక్త మహ్మద్ పై విషయాలన్నింటినీ తన జీవితకాలంలోనే సాధించారు.

- **తల్లిదండ్రుల సేవ :** తల్లిదండ్రులను గౌరవించడం, వారికి సేవ చేయం, వారి ఆజ్ఞలను శిరసావహించడం పిల్లల బాధ్యత, ప్రవక్త జన్మించక ముందే ఆయన తండ్రి అబ్దుల్లాహ్ పరమపదించారు. ప్రవక్త తల్లి హాజరత్ ఆమినా కూడా ఆయన జన్మించిన ఆరు సంవత్సరాలకు ఈ లోకాన్ని వీడిపోయారు. అందువల్ల ప్రవక్తకు తన తల్లిదండ్రులకు సేవ చేసే భాగ్యం కలగలేదు. అయితే తల్లిదండ్రుల సేవ చేయాలనీ, వారి పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని హితవు పలికారు. తనకు పాలు పట్టిన దాయి హాలిమాను సొంత తల్లిలా ఆయన చూసుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకుంటే స్వర్గాన్ని పొందడం అత్యంత సులువని పేర్కొన్నారు మహమ్మద్ ప్రవక్త.
- **సంతానం పట్ల తల్లిదండ్రుల ప్రేమ :** పిల్లలను ప్రేమించడం, మంచి విద్యాబుద్ధులు నేర్పించడం, సజ్జనులుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేయడం, తల్లిదండ్రుల బాధ్యత. ప్రవక్త తన కుమార్తె హాజ్రత్ ఫాతిమాను అమితంగా ప్రేమించేవారు. ఆమెకు మంచి విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దారు.
- **ఆదర్శ భర్తగా .. :** దైవ ప్రవక్త తన 25వ యేట తన కన్నా వయసులో 15 యేళ్ల పెద్దదైన రెండోసారి వితంతువు అయిన హాజరత్ ఖదీజా ను వివాహమాడి స్త్రీ జనోద్ధరణకు శ్రీకారం చుట్టారు. ఆమెతో అత్యంత సంతోషజీవితాన్ని గడిపారు. ఆమె మరణానంతరం ఇస్లామీయ ఉద్యమ అవసరాల కోసం, అరబ్బు తెగల మధ్య ఐక్యత సాధించడానికి వేర్వేరు తెగల నుంచి వివాహాలు చేసుకున్నారు. వారిలో ఒకరి తప్ప అందరూ వితంతువులు మరియు నడివయస్సు (48-58) గల వారే.
- **మిత్రునిగా..:** దైవ ప్రవక్త తన సహచర మిత్రులను చాలా ప్రేమించారు. ఎప్పుడూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉండేవారు. సత్యం విషయంలో ఆయన అందరినీ సమదృష్టితో చూసేవారు. ధనికులైనా, పేదవారైనా, స్వతంత్రులైనా, బానిసలైనా ప్రతిఒక్కరిఆహ్వానాన్ని మన్నించేవారు. వ్యాధిగ్రస్తులు సొంతవారైనా పరాయివారైనా వారి పరామర్శకు వెళ్లేవారు.
- **అతిథుల హక్కులు..:** ఎవరైతే అల్లాహ్ నూ, పరలోక దినాన్ని విశ్వసిస్తారో వారు తమ అతిథిని ఆదరించి సత్కరించాలి అని దైవ ప్రవక్త తెలిపారు. ఆతిథ్యం మూడు రోజుల వరకూ ఉంటుంది. అతిథిజ ఇంటికి వచ్చినప్పుడు సంతోషపడాలని వారు సెలవిచ్చారు.
- **పొరుగువారి హక్కులు..:** ఇరుగుపొరుగు వారితో మంచిగా ఉండాలని, వారితో సత్సంబంధాలు కలిగి ఉండాలని, మంచిగా ప్రవర్తించాలని ప్రవక్త సూచించారు. వండి కూరలో మరికొంత నీరు పోసి షోర్బా (చారువ) వలే చేసి పొరుగువారికి కూడా పెట్టాలని బోధించారు. నీ పొరుగువాడు ఆకలితో ఉండి, నీవు పంచభక్ష పరమాన్నాలతో భోజనం చేస్తే కచ్చితంగా నీవు నరకానికి పోతావని తెలిపిన వారు మహాప్రవక్త మహ్మద్ అని చెప్పారు.
- **అనాథల హక్కులు :** అనాథలను ప్రేమించడం, పెంచడం, వారిఆలనా పాలనా చూడడం, మంచి విద్యాబుద్ధులు నేర్పించడం సాటి మనుషులుగా మన బాధ్యత అని ప్రవక్త వారు తెలిపారు.



అనాథలను ఆదుకోవాలని, ఆర్తులకు భోజనం పెట్టాలని, దాహార్థులకు మంచి నీరు అందివ్వాలని ఆయన నొక్కి చెప్పారు.
- **దానశీలిగా..:** ఒకసారి ఒక వ్యక్తి, ప్రవక్త పవిత్ర సన్నిధిలోకి వచ్చాడు. ఆ సమయంలో సుదూరం వరకూ గొర్రెల మంద ఉంది. ఆ వ్యక్తి వాటిని చూసి నాకు వీటిని దానం చేయగలరా... అని ప్రవక్తను అడిగాడు. ప్రవక్త చిరు మందహాసంతో వాటన్నిటినీ దానం చేసేశారు. అలాగే ఎవరైనా ఏదైనా అడిగితే ఉంటే ఇచ్చేవారు. లేకపోతే ఫలానా రోజు ఇస్తానని చెప్పి పంపేవారే తప్ప ఏనాడు లేదు అన్నమాటను సైతం వాడని మహోన్నతుడాయన.
- **న్యాయాధిపతిగా..:** ప్రవక్త ఒక న్యాయాధిపతిగా ఆదర్శప్రాయుడిగా చరిత్రలో నిలిచాపోయారు. సమ న్యాయ వ్యవస్థనూ, సామాజిక న్యా వ్యవస్థనూ స్థాపించారు. తద్వారా నల్లవారైనా తెల్లవారైనా అరబ్బు అయినా, అరబ్బేతరుడైనా గొప్ప వంశస్థుడైనా, బానిస అయినా, ప్రవక్త వంశానికి చెందినవారైనా, తెగల సర్దారులైనా, ధనికులైనా పేదలైనా న్యాయం చట్టం, శిక్షల ముందు సమానులైపోయారు. జీవితంలో ఎన్నడూ అబద్ధం ఆడని వాడిగా, ఎవరినీ ఎన్నడూ తిట్టనివాడుగా శత్రువుల నోటితో సైతం వేనోళ్ల కొనియాడబడ్డ గొప్ప ఆదర్శ నాయకులు మహ్మద్ ప్రవక్త అని చెప్పారు.
- **స్త్రీలకు గౌరవం..:** ఆడబిడ్డపుడితే అవమానకరంగా భావించి, బతికుండగానే పసిబిడ్డను ఖననం చేస్తున్న ఆ చీకటి రోజుల్లో మద్యం కోసం కన్న తల్లినే తాకట్టు పెట్టే కాలం గడుసుత్న్న రోజుల్లో మహిళ కేవలం విలాసానికి మాత్రమే అని భావించే ఆ దారుణ పరిస్థితుల్లో తన బోధనల ద్వారా, తమ అమలుపరిచిన పనుల ద్వారా మహిళకు అత్యంత గౌరవం కల్పించే స్థితికి చేర్చిన గొప్ప సామాజిక వేత్త మహ్మద్.
- తల్లిపాదాల కింద స్వర్గం ఉందని, తండ్రి స్వర్గానికి ద్వారమని తెలియజేసిన గొప్ప సంఘసంస్కర్త మహ్మద్ వారు మాత్రమే. ఆలుమగలు ఒకరినొకరు దుస్తులని, భర్త ఏది తింటే అది భార్యకు కూడా పెట్టాలని ఆదేశించిన మానవతావాది మహ్మద్‌ప్రవక్త.
- **క్షమాశీలి..:** మహ్మద్ వారు నమాజు చేసుకుంటే ఆయనంటే గిట్టనివారు ఆయన మెడలో ఒంటే ప్రేవులు వేసిలాగేవారు. వారిని ప్రవక్త క్షమించారు. మహ్మద్ వారి కుమార్తె నిండు చూలాలుగా ఉండి ఒంటెపై ఎక్కి వెళ్తూ ఉంటే ఒంటె నడిపే వ్యక్తికింద నడుస్తూ కావాలనిఒంటెను కిందకు పడేసి ఆవిడ మృతికి కారణమయ్యాడు. విశ్వాకారుణ్యమూర్తి అయిన మహ్మద్ పల్లెత్తు మాట అనలేదు. అతను కొంత కాలానికి క్షమాపణలు అడిగితే క్షమించారు.

## "వామ్మో పందులు .."

(మొదటి పేజీ తరువాయి)

**తీవ్రంగా మారిన పందుల బెడద :** మండలంలోని కనకాద్రిపల్లె, రాఘవరాజుపల్లె, కొలిమిగుండ్ల, ఇటిక్యాల, పెట్నికోట, బెలుం తదితర గ్రామాల్లో పందుల బెడద తీవ్రంగా మారింది. గ్రామ పరిసరాల్లోని పంట పొలాలను పందులు నాశనం చేస్తుండడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కలం దొడ్డిలో వున్న పశువుల మేత వాములను సైతం పందులు నాశనం చేస్తుంటే ప్రజలు ఎవ్వరికి చెప్పుకోవాలో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. రైతులు సాగుచేసిన వివిధ రకాల పంటలను పందులు ఇష్టానుసారంగా తొక్కి నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. మరోవైపు గ్రామాల్లో అపరిశుభ్రతను సృష్టిస్తున్న పందులు ప్రజలు రోగాల బారిన పడటానికి కారణం అవుతున్నాయి. అసలే గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, విషస్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో రోగాల బారిన పడుతున్న ప్రజలకు పందుల బెడద మరింత ఇబ్బందిగా మారింది. పందులు వీధుల్లో హాల్‌చల్ చేస్తూ, చిన్న పిల్లలపై దాడులకు తెగబడుతున్నాయి. ఇంటి గేటు లోపలికి ప్రవేశిస్తూ ప్రజలను నానాతంటాలు పెడుతున్నాయి. దీంతో పందుల బెడద నుండి తమను రక్షించాలని అటు రైతులు, ఇటు ప్రజలు కోరుతున్నారు.

## పెట్రోల్ బంకుల్లో మోసాలు - పట్టించుకోని అధికారులు



**నంద్యాల విద్య, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రం పెట్రోల్ బంకుల్లో అనేక అవకతవకలు చోటుచేసుకుంటు న్నాయి. ఈరోజులో ప్రతిఒక్కరు మహిళలతో పాటు విద్యార్థులు సైతం అధునిక బైకులతో విధులకు హాజరవుతూ ఉంటున్నారు. పట్టణంలోని పలు పె ట్రోల్ బంకుల్లో కల్తీలు, తక్కువ రావడం వంటి సంఘటనలు పలుమార్లు చోటుచేసుకు న్నాయి. అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. లీటర్ పెట్రోల్‌కు అరలీటర్‌కూడ రాకపోవడంతో వినియోగదారులు ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వడం లేదని వాపోతున్నారు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో కరెంట్ అప్ అండ్ డౌన్ వస్తుందని బుకాయిస్తున్నారు. ట్యాంకుల్లో పెట్రోల్ పడింది లేనిది వినియోగదారులుకు తెలియక మోసపోతున్నారు. శుక్రవారం చామకాల్వ సమీపంలో ఉన్న ఓ పెట్రోల్ బంకులో మోటర్ సైకిల్‌కోసం పెట్రోల్ బాటిల్‌లో పట్టమంటే ససేమిరా పట్టనంటూ మొండికేశారు. కొద్దిమంది నిలదీయగా బాటల్‌లో పెట్రోల్ పట్టగా పావులీటర్ కూడ రాకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. నేటి అధునిక సాంకేతిక పరిజ్ఞానంలో పెట్రోల్ బంకుల్లో నూతన సాఫ్ట్‌వేర్‌ను అమర్చి పెట్రోల్ తక్కువ కాకుండా నూతన చిక్కులను ఏర్పాటు చేశారు. అయినప్పటికి పె ట్రోల్ బంకుల యజమానులు అధికారులకు మాముళ్ల ఇస్తు వినియోగదారులపై పెనుభారం మోపుతున్నారు. లీటర్ పెట్రోల్ రూ.112కు చేరుకుంది. రోజురోజుకు ధరలు పెరుగుతుంటే పెట్రోల్ పోయించుకోవాలంటే కూడ వాహనదారులు లబోదిబోమంటున్నారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో వర్షాకాలంలో నీరుసైతం కార్లకు, మోటార్‌సైకిళ్ళకు వచ్చిన సంఘటనలున్నాయి. ఇదేమని ప్రశ్నిస్తే వర్షాకాలం ట్యాంకుల్లో నీరు పోయింటుందని మేము ఎమిచేయాలనే నిర్లక్ష్యపు సమాధానం మాములైపోయింది. నూతనంగా వచ్చిన టెక్నాలజిని ఉపయోగించుకొని కొత్తరకం పంపులు వాడడాల్సి ఉన్నప్పటికి పాతవే వాడడం విశేషం. అధికారులు ఇప్పటికైనా పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అవినీతిపై దాడులుచేసి వినియోగదారులకు నిజమైన న్యాయం చేయాలని కోరుతున్నారు.

## రాళ్లగుట్టలో పరిశ్రమల పంటలు

**(మొదటి పేజీ తరువాయి)** ఈ పారిశ్రామిక వాడలో కేంద్ర ప్రబుత్వం పారిశ్రామిక సంస్థ కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి స్థలం రిజర్వులో పెట్టడం జరిగింది. ఈ ప్రబుత్వం వ్యాపార , పారిశ్రామిక వర్గాలకు అనుకూలమైన ప్రభుత్వం వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తూ వరుసగా మూడవ సంవత్సరము ఈజ్ ఆఫ్ బిజినెస్ లో మొదటి స్థానంలో నిలవడం జరిగింది. దేశ ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఈ సంవత్సరము నాలుగో స్థానం పొంది ఉంది. గత సంవత్సరము ఏడవ స్థానంలో ఉండగా ఈ సంవత్సరం నాలుగో స్థానానికి వచ్చింది. ఈ పరిశ్రమ హబ్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు .ఈ ప్రాంత అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతు సోదరుల కుటుంబాలను ఆదుకోవటానికి గాను వారికి ఇక్కడే ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ కారిడారుకు భూములు ఇచ్చిన రైతుల సమస్యలన్నీ తీరుస్తామని వారికి రావలసిన అన్ని రకాల సహాయం వారికి అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ పారిశ్రామిక వాడ రావడానికి కృషి చేసిన ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలిపారు .ఈ పారిశ్రామిక హబ్ ఫలాలు పొందడానికి ఆత్రుతగా ఎదురు చూస్తున్నామని కలెక్టర్ తెలిపారు. భరత్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రాంతం జాతీయ రహదారి కి ఆనుకొని ఉండటం వల్ల చాలా మంచి జరుగుతుంది .కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఏ పరిశ్రమ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే నీటి వసతులు ఉంటేనే అది సాధ్యమవుతుంది ఈ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకొని రావడము చాలా మంచి పరిణామం దీనివల్ల పారిశ్రామిక అభివృద్ధి బాగా జరుగుతుందని అన్నారు .ఈ మధ్యనే రాంకో సిమెంట్ ప్రారంభోత్సవం జరిగిందని ఈ విధంగా పారిశ్రామిక అభివృద్ధి చేస్తూ ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని , భారతదేశంలో మొత్తం 11 పారిశ్రామిక కారిడార్లు అనుమతించగా అందులో మూడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు . నిశ్శబ్దంగా పారిశ్రామిక విప్లవం తీసుకొని వస్తున్నారని ,ఈ పారిశ్రామిక అభివృద్ధికి ఐదువేల కోట్లు కేటాయించడం జరిగిందని మరియు ఈ కాంట్రాక్టు పనుల నిమిత్తం 500 కోట్ల రూపాయలు బ్యాంకులో ఉంచడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా నీటి సౌకర్యము ఉండాలి ఆ నీటి సౌకర్యాన్ని ఇప్పుడు ఈ ఇండస్ట్రియల్ హబ్ కి అందించడం జరుగుతోంది దీనివల్ల ఈ పారిశ్రామిక హబ్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దీని వెనక ఆర్థిక మంత్రి బుగ్గన కృషి ఎంతో ఉందని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఇండస్ట్రియల్ హబ్ కు 288 కోట్ల రూపాయలతో మొదటి విడతగా ఖర్చు చేసి నీటిని అందించే ప్రయత్నం చాలా శుభ పరిణామం . హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి రెండు వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించడం జరిగింది వారికి , ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

## మూడు రాజధానులకు కనిపించని మద్దతు..?

**- పత్తికొండలో వైసిపి నాయకులు ఉన్నారా..?**
**- పదవులకు మాత్రం ముందు..కార్యక్రమాలకు వెనుక..**
**- పత్తికొండకు మండల కన్వీనర్ ఉన్నాడా..**

**పత్తికొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో మూడు రాజధానులకు మద్దతు కరువైందని పత్తికొండ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న మద్దికేర, తుగ్గలి, వెల్దుర్తి మండలాలలో దసరా పండుగ పూజలతో పాటు మూడు రాజధానులకు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరగాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివృద్ధి జరగాలని మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తెచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాలను ప్రతి జిల్లాలోనూ, మండలంలోను స్వాగతిస్తుంటే నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో మాత్రం ఏ ఒక్క నాయకునికి చలనం లేదా లేక రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచిది కాదా అని అనుకుంటే అవును అని ముఖ్యమంత్రి నిర్ణయం తప్పు అని అనిపిస్తుందా అనే దానికి పత్తికొండ నాయకులు సంకేతం ఇస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో పత్తికొండ నుండి రాష్ట్రస్థాయి, జిల్లా, తాలుకా, మండల స్థాయి నాయకులు ఎందరో ఉన్నారు. మరి మూడు రాజధానుల మీద ఎందుకు స్పందించడంలేదు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలు ఈ నాయకులకు పట్టవా..పార్టీలో పదవులు మాత్రం తప్పనిసరిగా కావాలని స్థానిక ఎమ్మెల్యేలతో కొట్లాడి పదవులు అలంకరిస్తున్నారు తప్ప ఎందుకు నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనిచేయడం లేదని కింది స్థాయి కార్యకర్తలకు, వైయస్సార్ అభిమానులకు అర్థం కావడంలేదు. నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న మండలాలలో మూడు రాజధానులు కావాలని పాదయాత్రలు, దేవాలయాల దగ్గర పూజలు, యాగాలు చేస్తుంటే పత్తికొండ మండల నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని అధిష్టానం ఆదేశాలు ఇష్టం లేక ఇలా వ్యవహరిస్తున్నారా..?మూడు రాజధానుల నిర్ణయం ఈ మండల నాయకులకు ఇష్టం లేదా..?అనే అంశంపై వేచి చూడాల్సిందే మరి.

## వాహనాల తనిఖీ

**దేవనకొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ బస్టాండ్ వద్ద ఎస్ఐ భూపాలుడు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన దస్త్రాలు లేని వారికి ఈచలానా పద్ధతిలో జరిమానా విధించారు. ఎస్ఐ భూపాలుడు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానా తప్పదన్నారు. ఈయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నేడు అవుకు మండలానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రాక..

**అవుకు, అక్టోబర్7, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఎర్రమల కొండలలో వెలసిన శ్రీ కంబగిరి స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.2కోట్ల నిధులు విడుదలయ్యాయి.ఈ అభివృద్ధి పనుల భూమి పూజా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి మరియు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలతో కలిసి హాజరుకానున్నారు.

## నేడే ప్రమోషన్ల కోసం ధృవపత్రాల పరిశీలన

**కర్నూలు విద్య, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ యాజమాన్యంలోని పాఠశాలల్లో పనిచేయుచున్న ల్యాంగేజ్ పండిట్ మరియు పిఇటి అర్హతగల ఉపాధ్యాయులకు పాఠశాల సహాయకులుగా పదోన్నతి పొందుటకు సంబంధిత సీనియార్టీ జాబితను జిల్లా విద్యాధికారి కర్నూలు వారి అధికారిక వెబ్‌సైట్ పొందుపరచడం జరిగింది. ఈజాబితాలో పేర్లు ఉన్న ఉపాధ్యాయులు అర్హత దృవపత్రాలను 08-10-2022న జిల్లా విద్యాశాఖాధికారి కర్నూలు వారి కారా ్యలయంలో పరిశీలన జరుపబడును. సంబంధిత ఉపాధ్యాయులు తమ సేవ పుస్తకం, అర్హత ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒకసెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలను తీసుకొని వెరిఫికేషన్‌కు ఉదయం 11 గంటలకు హాజరుకావాల్సిందిగా తెలియజేయడమైంది.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి



**పగిద్యాల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ప్రజలు అరోగ్యాలను దృష్టిలోవుం చుకుని తమ చుట్టూవున్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ పగిద్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్ అన్నారు.పగిద్యాల మండలం పాతముచ్చుమర్రిలో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో డాక్టర్ మోహన్ మాట్లాడుతూ వర్షపునీరు నిల్వ వుండటంవల్ల అందులోదోమలు నివాసాలుగా ఏర్పాటుచేసుకొంటా యనీ కావున నీరు నిల్వవుండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కావున దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, దోమలపై ప్రజలు దండయాత్రపరిసరాల పరిశుభ్రత గూర్చి డాక్టర్ మోహన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రామగురప్ప, సూపర్‌వైజర్ రాధమ్మ, అరోగ్య సిబ్బంది, అశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మారెమ్మ గుడి నిర్మాణమునకు డాక్టరు వితరణ



**కోవెలకుంట్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** పట్టణంలో పుర:నిర్మాణము చేస్తున్న మారెమ్మ గుడికి నిర్మాణమునకు వైసిపి సీనాయర్ నాయకుడు డాక్టరు రామిరెడ్డి వితరణ చేశారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టరు రామిరెడ్డి రూ 10000, అలాగే కానాల వెంకట రామిరెడ్డి రూ 5000 కమిటి సభ్యులకు అందించారు.

## వీబీఆర్‌లో16.04 టియంసిల నీరునిల్వ

**వెలుగోడు, అక్టోబరు7, ప్రభాతవార్త :** కెతెలుగుగంగ కాల్వ అందర్భాగమైన వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 16.04 టియంసిల నీరు నిల్వ ఉన్నట్లు తెలుగుగంగ అధికారులు తెలిపారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వీబీఆర్‌లోకి 4700ల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు తెలిపారు.వీబీఆర్ నుంచి వన్‌ఆర్ తూం ద్వారా 30 క్యూసెక్కులు, వన్‌యల్ తూం ద్వారా 20క్యూసెక్కులు, మెయిన్ కెనాల్ ద్వారా 300ల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు వెళుతున్నట్లు తెలుగుగంగ అధికారులు తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించాలి



**వెలుగోడు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నమ్మకంతో వచ్చే వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అంధించి వ్యాపారాన్ని పెంచుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో గుంతకందాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎం.పి.టి.సి.శ్రీనువాసులు చెందిన నూతన అక్షయ పేపర్ ప్లేట్ తయారి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టి.డి.పి.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను ఏసు దీవించును,ఆశీర్వదించును




**చిప్పగిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** చిన్నపిల్లలది పరలోక రాజ్యము అన్నట్లుగా చిన్నతనం నుండి బైబిల్ ప్రార్థన వాక్య మందును, బైబిల్ క్లాసులు వినటం ద్వార ఏసుక్రీస్తు ప్రభు గురించి క్షుణ్ణంగా తెలుసుకుని దేవుని యందు బలవంతులుగా ఉంటారని సియోను ప్రార్థన సేవకుడు రాజు పేర్కొన్నారు. సియోను ప్రార్థన మందిరం దైవ సేవకులు, సంఘ పెద్దల ఆద్వర్యంలో గురు, శుక్రవారాల్లో బైబిల్ చిల్డ్రన్ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నపిల్లలంతా హాజరై పాటలు, నాటికలు ఆడి దేవుని గణపరిచారు. సండే స్కూల్ టీచర్ శ్రీలతతో పాటు డేవిడ్ దంపతులు హాజరై పిల్లలకు బైబిల్ తరగతులతో పాటు ఆటల పోటీలను చక్కగా పిల్లల చేత ప్రదర్శింపచేసి అందరిని ఆనందింపచేశారు. ఈ సందర్భంగా టీచర్ శ్రీలత మాట్లాడుతూ చిన్నతనం నుండి బైబిల్ క్లాసులు వెళ్లడం వల్ల దేవుడు పిల్లలను యేసు మార్గంలో దేవుని వాక్యమును పోలి నడుచుకుంటారన్నారు. చిన్నతనంలో బైబిల్ స్కూల్ వెళ్లడం చాలా మంచిదన్నారు. అలాంటి పిల్లలను వారి తల్లిదండ్రులను వారి కుటుంబాలను దేవుడు ఘనంగా ఆశీర్వదిస్తారన్నారు. అనంతరం చిన్నపిల్లలు పాటలకు సంగీతాలతో అనువుగా ప్రదర్శించి పలువురికి ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమంలో సియోను ప్రార్థన మందిరం యవ్వనస్తులు, యవ్వనస్తురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 9వ తేది ప్రతి సచివాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని జరిపించండి



**బేతంచెర్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** ప్రభుత వ ఉత్తర్వుల ప్రకారం మండలంలోని ప్రతి సచివాలయంలో ఈనెల 9వ తేదిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరిపించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంగన్నకు వాల్మీకి యువసేన గౌరవాధ్యక్షులు పుట్టపాశం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నాయిని రామకృష్ణల ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు.వాల్మీకి మహర్షి అందించిన ఆదికావ్యం రామాయణాన్ని ప్రతిఒక్కరి జీవనశైలిలో భాగమయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని వారన్నారు.గూటుపల్లెలో వాల్మీకి జయంతి రోజున జరిగే విగ్రహ ప్రతిష్ఠకు వాల్మీకి సోదరులందరూ రావాలని వారు పిలుపునిచ్చారు.వాల్మీకి మహర్షి జయంతి వేడుకల రోజున ఆదివారం సెలవుదినమని భావించకుండా ప్రతి సచివాలయంలో వేడుకలు జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని ఎంపిడివోను వారు కోరారు.వారితోపాటు మధుకుమార్ తదితరులు ఉన్నారు.

## సబ్ సెంటర్ కేంద్రాన్ని పట్టించుకోని అధికారులు



**పాణ్యం, అక్టోబర్07, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన పాణ్యంలోని సబ్ సెంటర్-01 కూలిపోయి మూడు నెలలవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, విధులు నిర్వహించే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ)వనం వెంకటాద్రి, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ పార్టీ (ఆర్‌వీఎఫ్) జిల్లా అధ్యక్షులు ప్రతాప్, రియాజ్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు మాట్లాడుతూ భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ సబ్‌సెంటర్‌ను వేరే చోటుకు తరలించాలని సిబ్బంది విధులు నిర్వహించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సి వస్తోందన్నారు. ఆశాలకు విధుల టైం కంటే ఎక్కువగా పనిచేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూవారి సేవలను ఎల్లవేళలా చూసుకుంటున్న వారికి రూ.18 వేలు వేతనం అందజేయాలన్నారు. ప్రభుత్వ వారు ఇచ్చే సంక్షేమ పథకాలను వీరికి కూడా వర్తింపజేయాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే వారికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. పాణ్యం తహసీల్దార్‌కు మలిల్కాఅర్జునరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ, ఆర్‌వీఎఫ్ ప్రజాసంఘాలపార్టీల నాయకులు కె.జె.శ్రీనివాసరావు, రియాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి కళాశాలకు ఎంపికైన హరిశంకర్



**పత్తికొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ట్రిపుల్ ఐటి ఇడుపులపాయ కళాశాలకు ఏపి మోడల్ స్కూల్ విద్యార్థి హరిశంకర్ కేటగిరి బిసి-బి కింద సెలెక్ట్ అయ్యాడని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేష్మ కౌసర్ శుక్రవారం తెలిపారు. ట్రిపుల్ ఐటి ఇడుపులపాయ కళాశాలకు ఎంపికైన హరిశంకర్‌ను ప్రిన్సిపల్‌తో పాటు టీచర్స్, స్కూల్ సిబ్బంది అభినందించారు. అనంతరం విద్యార్థి హరిశంకర్ మాట్లాడుతూ పత్తికొండలోని కొండగేరికి చెందిన మా తల్లిదండ్రులు ఓబులమ్మ, సంజన్న, పాఠశాల ప్రిన్సిపల్ మరియు టీచర్స్ అందరి ప్రోత్సాహంతో 568మార్కులు సాధించానని చెప్పాడు.

## బుగ్గానిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం



**బేతంచెర్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో శుక్రవారం నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డిలు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం ద్వారా ఆ ఇంటికి అందిన సంక్షేమ పథకాల వివరాలను చేపట్టబోతున్న సంక్షేమ పథకాలను వివరించారు.గ్రామంలోని వైసీపీ వర్గాలలో ఒక వర్గం కార్యక్రమానికి హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు ముర్తుజావలి, గూని నాగరాజు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కార్యవర్గ సభ్యులు

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అణగారిన వర్గాల గొంతుక భారత కమ్యూనిస్టు పార్టీ అక్టోబర్ 14, 18 తేదిల్లో విజయవాడలో జరిగే 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక సామాన్య ప్రజానీకంపై భారాలు మోపుతుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి అనేక రకాలు పన్నులు విధిస్తు ప్రజానీకంపై భారం మోపుతుందన్నారు. శ్మశాసన వాటికపై 18 శాతం జిఎస్టీ విధించడమంటే శవాలపై పేలాలు ఏరుకోవడమేనన్నారు. దళితులు మైనార్టీలు అణగారిన వర్గాల ప్రజలపై మతం పేరుతో దాడులు చేస్తు లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని వారు అగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలు చదువుకునే పాఠ్యపుస్తకాల్లో కూడ స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను తొలగించి మతపరమైనటువంటి అంశాలను చేర్చి లేత మెదడును నాశనం చేసే విధంగా వ్యవహారిస్తున్నారన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగనాన్ధం, రామకృష్ణారెడ్డి, భాస్కర్‌యాదవ్, నబీ రసూల్, పంపన్నగౌడ్, మద్దిలేటి శెట్టి, లలితమ్మ, రాజాసాహేబ్, రంగన్న, విరూపాక్షి కారుమంచి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కుందూ నది పరివాహాక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి

**– జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్**

**నంద్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటిని విడుదల చేస్తున్న కారణంగా కుందూనది లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నంద్యాల పట్టణ పరిధిలోని రాణిమహారాణి థియోటర్ సమీపంలోని కుందూనది బ్రిడ్జి, హరిజనపేట, బీమవరంరోడ్డు, మద్దిలేరువాగు తదితర ప్రాంతాల్లో పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, తహాశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి బారీగా నీరు కుందూకు వదలడంతో అయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ఆర్డీఓ శ్రీనివాసులను, మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డిని, తహాశీల్దార్ శ్రీనివాసులతో చర్చించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.


కుందూనది బ్రిడ్జిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# కార్మికులకు ట్రైసైకిళ్లను పంపిణీ

**– గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడానికి మన ముఖ్యమంత్రి జగనన్న అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు – ఎమ్మెల్యే సుధాకర్**



**కర్నూలురూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కర్నూలు మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మంజూరైన 42 చెత్త ట్రైసైకిళ్లను పంపిణీ చేయడానికి కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరై ట్రైసైకిళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ముఖ్యమంత్రి జగనన్న వలంటీర్ వ్యవస్థ ద్వారా మూడుసార్లు కరోనా సర్వేలు జరిపించి గ్రామాల్లో కరోనాను అరికట్టారన్నారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో డ్రైనేజీ కాలువలు వాడడం వల్ల వాటిలో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసాలుగా మారి గ్రామాల్లో అంటువ్యాధులు మరియు రోగాలు రావడానికి కారణమవుతున్నాయని దీనిని గుర్తించిన మన రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతిరోజు ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు ఈ ట్రైసైకిళ్ల ద్వారా తడిచెత్త,పొడి చెత్త,వ్యర్థ పదార్థాలు,హానికరమైన పదార్థాలు ప్రతి వీధి నుండి సేకరించి చెత్త సంరక్షణ కేంద్రాలకు తరలిస్తారని ఆయన అన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి గ్రామాల పరిశుభ్రత పై ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన అన్నారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం అనే కార్యక్రమం కొందరు చిన్న కార్యక్రమం అనుకుంటున్నారని కాని ఈ కార్యక్రమం చాలా పెద్ద కార్యక్రమమని ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినకుండా కాపాడుకుంటున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ఇన్‌చార్జ్ ఎంపిడివో వి.భాస్కర్‌నాయుడు, ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డి,కర్నూలు మండల వైస్ ఎంపిపి నేహామ్మా,కర్నూలు జెడ్పీటీసీ సంధ్య ప్రసన్న కుమార్ మరియు కర్నూలు మండల వైస్సార్‌సీపీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుబ్బరత్నమ్మ మృతి

**పత్తికొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** టిడిపి ఆవిర్భావంతో కర్నూలు జిల్లాలోని పత్తికొండ అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా మహాబలేశ్వర్ గుప్తా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి తుగ్గలి తమ్మారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 1985లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహబలేశ్వర్ గుప్తా రెండోసారి పోటీ చేసి గెలుపొందారు. గెలిచిన నెలకే అసెంబ్లీకి వెళ్లకముందే పత్తికొండ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో అమ్మవారి దేవాలయానికి ఎమ్మెల్యే మహాబలేశ్వర్ గుప్తా వెళ్తున్న విషయంలో ప్రత్యేర్థులు దారి కాశీ బాంబుల వర్షం కురిపించారు. అంతటితో ఆగని ప్రత్యర్థులు వేటకొడవండ్లతో హతమార్చారు. స్వర్గీయ మహాబలేశ్వర్ గుప్తా అంత్యక్రియలకు ఆనాటి సిఎం ఎన్‌టిఆర్ పత్తికొండకు వచ్చారు. అంత్యక్రియల్లో పాల్గొన్న రామారావు ఘనంగా మృతుడికి నివాళులర్పించారు. ఉప ఎన్నికల్లో బరిలో నిలిపి సుబ్బరత్నమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నారు. అనంతరం పత్తికొండను వదిలేసి బళ్లారిలోని శివమొగ్గ గ్రామంలో స్థిరపడ్డారు. ఆమె అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 5న తుదిశ్వాస విడిచారు. ఆమె కుటుంబ సభ్యులు,అభిమానులు, బంధువులు దు:ఖసాగరంలో మునిగిపోయారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు శ్రద్ధాంజలితో ఘననివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే సుబ్బరత్నమ్మ మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే పత్తికొండ ప్రజలు,అభిమానులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు,కులస్తులు,బంధువులు ఎంతో కలవరం చెందారు. ఆమె ఆత్మ శాంతి కోసం ఘనంగా నివాళులర్పించారు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త కంకర గుర్రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


కంకర గుర్రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కేజీఆర్ విద్యా సంస్థల చైర్మన్ కంకర గుర్రెడ్డి అనారోగ్యంతో ఇటీవలే హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి రావడం జరిగింది.విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఆయన యోగక్షేమాలను కేజీఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కంకర రామచంద్రారెడ్డితో అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కంకర గుర్రెడ్డి కాటసాని కుటుంబానికి అత్యంత ఆప్తుడని అంతేకాకుండా ప్రముఖ విద్యా సంస్థ అయిన కేజీఆర్ కళాశాల చైర్మన్‌గా,ప్రముఖ పారిశ్రామికవేత్తగా బనగానపల్లె ప్రజలకు సుపరిచితులని చెప్పారు.అలాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి,ఎంపిటిసి లక్ష్మీదేవి,శివప్రసాదరెడ్డి,బి.భాస్కర్‌రెడ్డి,ఎస్. రామకృష్ణారెడ్డి,వై.బ్రహ్మానందరెడ్డి,ఎస్.కృష్ణమోహన్‌రెడ్డి,నాగసుబ్బారెడ్డి,ఈశ్వరయ్య,సుధాకర్‌రెడ్డి,ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి,ఎస్.శివరామిరెడ్డి,మన్మదరెడ్డి,బనగానపల్లె పట్టణ ఎస్ఐ పి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులకు ఫించన్ మంజూరు చేయండి

**హొళగుంద, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో గత మూడు నెలల నుండి వితంతువులకు ఫించన్ ఇవ్వడం లేదని కావున తక్షణమే తమకు ఫించన్ మంజూరు చేయాలని భాదితులు పార్వతి,లక్ష్మి,ముత్తమ్మ,తాయమ్మ,పద్మావతి, ఆస్మా,స్రవంతిలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓలకు గతంలో అర్జీ ద్వార ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు కూడ వినతిపత్రం అందచేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫించన్లను అధికారుల నిర్లక్ష్యం వల్ల సాధారణ మహిళలు ఎంతోమందికి ఫించన్ అందడం లేదని వాపోయారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి భాదితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పత్తికొండ, అక్టోబరు 7, ప్రభాతవార్త :** గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి భాధ్యత అని ఎంపిపి నారాయణదాస్,ఎంపిడిఓ పార్థసారధిలు అన్నారు. జగన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు నారాయణదాస్,ఎంపిడిఓ పార్థసారధిలు మూడు చక్రాల బండ్లను ప్రతి గ్రామ పంచాయతీకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరిగేలా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కావున గ్రామప్రజలు కూడ చెత్తను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండ చెత్త బండిలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచ్‌లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ బాధిత రైతులకు న్యాయం చేయండి

**నంద్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** పిన్నాపురం భూ బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కోరింది. శుక్రవారం సిపిఎం రైతు సంఘం ప్రతినిధి బృందం నాయకులు ఎ నాగరాజు, సద్దాం హుశేన్, రైతు సంఘం నాయకులు రామచంద్రుడు, భాస్కర్, పిన్నాపురం గ్రామం గ్రీన్‌కో కంపెనీ భూ బాధితులు ప్రసాద్, కృష్ణ తదితరులు కలిసి జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్‌కో కంపెనీ కింద భూములు కోల్పోన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత మూడు మాసాలుగా పినాన్నపురం గ్రామ సమస్యలపై వివిధ రూపాల్లో మండల కార్యాలయాలు, ఆర్డీఓ కార్యాలయం, ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు రావాల్సిన న్యాయమైన నష్టపరిహారం, ప్రత్యేక ప్యాకెజీ, పునరావాసం ఏర్పాటు చేయాలని కోరారు.నష్టపరిహారం చెల్లించకుండా గ్రీన్‌కో కంపెనీ పనులు మొదలుపెట్టింది. రైతుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని అందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పనులు నిలుపుదలచేస్తామని హామి ఇచ్చారన్నారు. కానీ ఇచ్చిన హామిని ఉల్లంఘించి కంపెనీ పవర్ ప్రాజెక్టుకు పనులు వేగంగా పోలీసుల పహారాలో నిర్వస్తున్నారని తెలిపారు.

# కెజిబివి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి


ప్రిన్సిపల్ షబానా బేగం

**చిప్పగిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో కెజిబివి పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థినీలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండి రాణించాలని ప్రిన్సిపల్ షబానా బేగం పేర్కొన్నారు. శుక్రవారం ప్రిన్సిపల్ షబానా బేగం పేర్కొన్నారు. శుక్రవారం ప్రిన్సిపల్ షబానా బేగం విలేకర్లతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి చిప్పగిరి కస్తూరిబా గాంధీ పాఠశాలకు జిల్లాలో పేరు రావడం అవార్డులు అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి విద్యార్థిని కూడ అంకితభావంతో విద్యాభ్యాసం చేసి విద్యారంగంలోనూ ఉన్నత చదువులలో, ఉన్నత ఉద్యోగాల్లోనూ రాణించగలగాలనే సంకల్పం,పట్టుదలతో విద్యాభ్యాసాన్ని నేర్పుతున్నట్లు తెలిపారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. ప్రతిఒక్క విద్యార్థిని తీర్చిదిద్దడమే తమ కర్తవ్యం,ధ్యేయమన్నారు. తల్లిదండ్రులు కస్తూరిబా పాఠశాలపై ఎంతో నమ్మకంతో సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి పంపుతున్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కూడ మంచి ఫలితాలను సాధిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి పరీక్షల్లో మరోసారి వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో చిప్పగిరి కెజిబివి పాఠశాల పేరును ఉంచేందుకు సాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చిప్పగిరి కెజిబివి పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు.

# 10వ తేదీలోపు ఈకెవైసి చేసుకోవాలి


ఈకెవైసి చేయిస్తున్న ఏడిఎ సునీత,ఏఓ,వ్యవసాయ అధికారులు

**ఆస్పరి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ఖరీఫ్‌లో పంట నమోదు చేసుకున్న రైతులందరు ఈ నెల 10వ తేదీలోపు తప్పనిసరిగా ఈకెవైసి (వేలు ముద్ర లేదా మొబైల్ ఓటిపి)ద్వార రైతు భరోసా కేంద్రాల నందు చేయించుకోవాలని ఆలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శంకరబండ గ్రామంలో రైతుభరోసా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సలహా మండలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈకెవైసి తప్పక చేసుకోవాలన్నారు. అలాగే రబీ 2022లో పప్పుశనగ విత్తనాల పంపిణీ కొరకు ఈ నెల 10వ తేదీ నుండి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మునెమ్మ,శంకరబండ సర్పంచ్ విజయలక్ష్మి,పురుషోత్తమ్‌రెడ్డి,ఎంపి ఈఓ వెంకటేష్,ఆర్‌బికె వాలంటరీ,నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ల సమావేశం

**బనగానపల్లెరూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వేయర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ తగు సూచనలు డిజిటల్ సర్వేయర్లకు ఇచ్చారు.భూముల కొలతలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తెలియజేశారు.ఈ సందర్భంగా కొలతల విషయంలో చాలా జాగ్రత్తలు వహించాలని ఆయన అన్నారు.ఎప్పటికప్పుడు సమస్యలు పెండింగ్‌లో లేకుండా చూడాలని తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతపద్మా,మండలంలోని సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఆవులను తమ ఆధీనంలో ఉంచుకోవాలి

**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆవుల యజమానులు ఆవులు రోడ్ల పైకి రాకుండా వారి ఆధీనంలో ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని బనగాపల్లె పోలీసులు సూచించారు.ఈ మేరకు బనగానపల్లె ఎస్ఐ పి.రామిరెడ్డి మాట్లాడుతు కొంత మంది ఆవుల యజమానులు తమకు సంబంధించిన ఆవులను ఇష్టానుసారంగా రోడ్ల మీదకు వదిలేస్తున్నరన్నారు.దీని వల్ల రోడ్ల మీద వెళ్లే వాహనదారులకు,స్కూల్‌కు వెళ్లే చిన్నారులకు,పాదచారులకు,వృద్ధులకు,ముఖ్యంగా ఆసుపత్రి దగ్గర ఉండే రోగులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.కావునా దయచేసి ఆవుల యజమానులు మీ ఆవులను రోడ్ల మీదకు వదలకుండా తమ తమ ఆధీనంలో ఉంచుకోవాలని ఎస్ఐ రామిరెడ్డి సూచించారు.లేనియెడల సదరు ఆవుల యజమానుల పై ఆరునెలల జైలుశిక్ష లేదా రూ.1000ల జరిమానా లేదా రెండు విధించడం జరుగుతుందని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# నీకు పింఛన్ కావాలా....సచివాలయానికి రావాల్సిందే

**- జగన్ పింఛన్ పథకం అబాసుపాలుచేస్తున్న వాలింటిర్**

**బండిఆత్మకూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా ఉండాల్సిన వాలింటీర్లు పెన్షన్ పథకాన్ని అబాసుపాలు చేస్తున్న సంఘటనలు జిల్లాలో కోకొళ్ళలుగా జరుగుతున్నాయి. అందుకు నిదర్శనం బండిఆత్మకూరు మండలం సింగవరం గ్రామంలో ఇంటింటికి అందించాల్సిన పెన్షన్ పథకాన్ని వాలింటిర్లు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారన్నా అరోపణలు వినిపిస్తున్నాయి. వాలింటిర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికి వెళ్లి సేవలు అందించాలన్న సంకల్పంతో వ్యవస్థను ఏర్పాటు చేశారు. గ్రామంలో పెన్షన్‌దారులకు గ్రామసచివాలయంలో పెన్షన్ అందిస్తుండడంపై పలువురు లబ్ధిదారులు అవేదనవ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు అందించడంలో వాలంటీరుల నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొంటున్నారు. గత ప్రభుత్వం పెన్షన్ల కోసం పండుటాకులైన అవ్వతాతలు కార్యాలయాల చుట్టు తిరగలేక అవస్థలు పడుతున్న దృశ్యాన్ని చూసిన ముఖ్యమంత్రి ఇంటివద్దకే పెన్షన్ పంపిణి చేయాలని తెచ్చిన పథకాన్ని కొంతమంది వాలంటిర్ల వ్యవహారంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నట్లు అరోపణలున్నాయి. సింగవరంలో వాలంటీర్లు సరిగా పనిచేయడం లేదనిపలు అర్పోణలున్నాయి. గ్రామంలో అడ్మిన్లు, అధికారులు కానీ మండల పరిషత్ పరిధిలో ఉన్న ఎంపిడిఓ, తహాశీల్దార్ ఉన్నతాధికారులు వాలంటీర్ల వ్యవస్థపై పట్టులేకపోవడం విశేషం. జిల్లాస్థాయి అధికారులు ఇలాంటి సమస్యలు గుర్తించి తిరిగి పునరావృతం కాకుండా పెన్షన్లను ఇంటివద్దకే అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


సచివాలయంలో పింఛన్ కోస వేయించుకుంటున్న ఉద్యోగి

# శనిగ విత్తనాలు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం


అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

**నందికొట్కూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని రైతాంగానికి సకాలంలో శనగ విత్తనాలు ఇవ్వడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏపి రైతు సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు, సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి వవర్గ సభ్యులు బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఖరీఫ్ సీజన్లో అతివృష్టి అనావృష్టి వల్ల మొక్కజొన్న, మిరప,పత్తి ఉల్లి పంటలు నష్టపోవడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు చెల్లించాలని, రబీ సీజన్ ప్రారంభమై 10రోజులు అవుతున్న రైతులకు ఇచ్చే సబ్సిడీ శెనగ విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారే కాని రైతులకు ఇవ్వడంలేదన్నారు. మండలానికి 13వేలు కింటాళ్ళు అవసరం కాగా కేవలం 2వేలు మాత్రమే మంజూరు అయ్యాయని అధికారులు చెప్పడం దారుణమని వారు తెలిపారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ కల్లిమున్నిసాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మశన్న, శ్రీనువాసులు, తిక్కస్వామి, గోపాల్, రామక్రిష్ణ,ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో రెండు ఎద్దులు మృతి


మృతి చెందిన ఎద్దులు

**బేతంచెర్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో శుక్రవారం విద్యుత్ ఘాతంతో రెండు ఎద్దులు మృతి చెందాయి.గ్రామానికి చెందిన బోయ నాగరాజు వివిధ పండ్ల తోటలు,కూరగాయల పంటలు సాగుచేస్తూ ఎద్దులను పొలం వద్దే మేపుకునేవాడు. వ్యవసాయం బోరు నిమిత్తం వేసిన విద్యుత్ లైన్ తీగలు ప్రమాదవశాత్తూ ఎద్దులకు తగిలి రెండు ఎద్దులు అక్కడిక్కడే మృతి చెందాయి.దీంతో దాదాపు రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

# పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు


తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

**గడివేముల అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పలు పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కర్నూలు విజిలెన్స్ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి బృందం పలు రకాల పురుగు మందుల కాలపరిమితి, నిల్వలు తదితర అంశాల్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమల్ ట్రేడర్స్‌లో సింజెంట, అమీస్టార్, అమీస్టార్ టాప్ రకాలకు సంబంధించి 10 సీసాలకు గత మే నెలలోనే కాలపరిమితి ముగిసినట్లు గుర్తించారు. వాటిని జప్తు చేసి కోర్టు ఉత్తర్వులకై గడివేముల వ్యవసాయాధికారికి ఒప్పజెప్పారు. తనిఖీల్లో ఏవో హేమసుందరరెడ్డి, విజిలెన్స్ ఎస్సై జయన్న, డీఏవో షణ్ముఖ గణేష్ పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత


అధికారులు మొక్కలు నాటుతున్న దృశ్యం

**బండిఆత్మకూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** మండలంలోని సింగవరం గ్రామంలో శుక్రవారం బండి ఆత్మకూరు అటవీ రేంజ్ అధికారి నాసిరుణా అధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. అటవీసిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాలయ అవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈసందర్భంగా అటవీ అధికారి మాట్లాడుతూ వన్యప్రాణుల ను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వన్యప్రాణులను వేటాడం, వాటిని బంధించడం చేయకూడదన్నారు. గ్రామంలోని ప్రజలకు అటవీసంపద, వన్యప్రాణులను కాపాడుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచు రామసుబ్బయ్య, ఉపసర్పంచు బురగయ్య, విఎస్ఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, అటవీశాఖ అధికారులు రవీంద్రనాయక్, తేజా, బీట్ అఫీసర్లు హైమావతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ



పంపిణీ చేస్తున్న ఎంపిపి నారాయణదాస్

**పత్తికొండ, అక్టోబర్7, ప్రభాతవార్త:** గ్రామాలలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి గ్రామ పంచాయతీకి మూడు చక్రాల బండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిపి నారాయణ దాస్,ఎంపిడివో పార్థసారథి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీకి మూడు చక్రాల బండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరిగేలా చూడాలని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం చేపట్టారన్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచులు గ్రామాలలో అవగాహన కల్పించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ సమస్యల పరిష్కరమే ధ్యేయం : జిల్లా ఎస్పీ



కర్నూలు క్రైమ్, అక్టోబర్, 07, ప్రభాతవార్త ః-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలసు సిబ్బంది మొత్తం 27 మంది ట్రాన్సర్లు మెడికల్ ఇతర వ్యక్తిగత కారణాల సమస్యల గురించి జిల్లా ఎస్పీ స్వయంగా తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు అక్కడికక్కడే తగిన పరిష్కారం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ సురేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ సిఐ లక్ష్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## వరద ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

**నంద్యాల క్రైం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుంచి యెడతెరిపిలేని వర్షాల కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. వాగులు, వంకలు జలమయం అయ్యాయని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ అధికారులకు అదేశాలు జారీచేశారు. వరదల వల్ల అపదలు, నష్టాలు జరగకుండా చూడాలన్నారు. వరద పోటు పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలన్నారు. వదర ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కుందూనది, మద్దిలేరువాగు, వక్కిలేరు నదిలోతట్టు ప్రాంతాల్లో నివస్తున్న కుటుంబాలకు చాటింపుతో ప్రాపగండ చేయాలని సూచించారు.

## పోలీస్ కుటుంబాలకు అధికారుల భరోసా



హోంగార్డు కుటుంబాలతో జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం అధికారులు ఎల్లప్పుడు ముందుంటారని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన రాయితీలను వీలైనంత త్వరగా అందజేస్తామని ఆయన అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే సందర్భంగా విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలతో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా అవసరమున్న యెడల నేరుగా కానీ, పరోక్షంగా గానీ, ఫోన్ ద్వారా కూడ మాట్లాడవచ్చని తెలిపారు. విధి నిర్వహణలో మరణించి హోంగార్డులు పి ప్రదీప్, రాజశేఖర్‌ల కుటుంబాలకు ధృవపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్, సిఐ ప్రభాకర్‌రెడ్డి, నరసింహులు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ సుధాకర్, రిజర్వు ఎస్ఐ కాళి చరణ్ సిబ్బంది పాల్గోన్నారు.

## విద్యార్థినిని సత్కరించిన మాజీ ఎమ్మెల్యే బీసీ దంపతులు



**బనగానపల్లెరూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టెట్ ఫలితాల్లో నియోజకవర్గంలోని కొమిగుండ్ల మండలానికి చెందిన విద్యార్థిని స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడంతో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు. కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన వడ్ల కొండయ్య కుమార్తె వడ్ల మంజుల ఆంధ్రప్రదేశ్ టెట్ 2022 ఫలితాల్లో 150 మార్కులకుగాను 150మార్కులు తెచ్చుకుని స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినందున బగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలు శుక్రవారం వారి స్వగృహంలో విద్యార్థిని మంజులకు శాలువకప్పి ప్రత్యేక అభినందనలు తెలియజేసి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంజుల ఉపాధ్యాయినిగా ఉద్యోగం సాధించి పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మూల రామేశ్వరరెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## ఓపెన్‌స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

**కర్నూలు విద్య, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీఓఎస్ఎస్) ద్వారా 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవతరగతి, ఇంటర్మీడియట్ తరగతుల్లో అడ్మిషన్లు పొందడానికి ఎటువంటి అలస్య రుసుం లేకుండా అక్టోబర్ 15వ తేది వరకు ఆంధ్రప్రదేశ్ విద్యాపీఠం సంచాలకులు పొడిగించడమైంది. అర్హత, అసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 14 సంవత్సరాలు నిండిన వారు ఏవరైనా 10వ తరగతి నందు అడ్మిషన్ పొందవచ్చు, 15 సంవత్సరాలు నిండి పదవతరగతి పాసైనవారు ఏవరైనా ఇంటర్ నందు అడ్మిషన్ పొంది ఒక్కసంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసు కోవచ్చును. అభ్యర్థులు స్వయంగా ఇంటర్నెట్, మీసేవా, ఎపీ అన్‌లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తుతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్లు , మరియు రెండు సెట్‌లు జిరాక్స్ కాపీలను ఎంపికచేసుకున్న స్టడి సెంటర్ నందు అందజేసి దరఖాస్తులను కన్ఫర్మ్ చేసుకోవలెను. జిల్లా, లేదా రాష్ట్రస్థాయిలో కన్ఫర్మ్ అయిన తరువాత అభ్యర్థి ఫోన్‌నంబర్‌కు వచ్చిన మెసెజ్ అధారంగా అభ్యర్థి స్వయంగా అన్‌లైన్ ద్వారా అడ్మిషన్ ఫీజు చెల్లించ వలెను. అడ్మషన్ పొందినవారు స్టడీ సెంటర్ వారు సెలవు దినములలో నిర్వహించు 30 పిసిపి తరగతులకు హాజరుకావాల్సి ఉంటుంది. అదనపు సమాచారం కొరకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎపిఓపెన్‌స్కూల్. ఎపి. జిఓవి. ఇన్ వెబ్‌సైట్‌ను లేదా మీ సమీపంలో ఉన్న ఓపెన్‌స్కూల్ స్టడీసెంటర్‌ను లేదా శ్రీచంద్రభూషణరావు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం సంప్రదించవచ్చు.

## ఆర్టీసి బస్టాండ్ అంతా.. అవినీతి మయం

– బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయం, పందులతో సహవాసం



పందులు విచ్చలవిడిగా తిరుగుతున్న దృశ్యం

**నంద్యాల విద్య, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఆర్టీసి అంటే రాదు, తెలియదు, చెప్పలేం అనే నానుడి నుంచి అదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకొని టిక్కెట్ల పంపిణిలో ఫోన్‌పే ద్వారా కూడ చెల్లించే పరిస్థితి వచ్చినప్పటికి వారి పనితీరులో మార్పురాకపోవడం ప్రయాణికులు పలు అరోపణలు చేస్తున్నారు. నంద్యాల జిల్లా అర్టీసి బస్టాండ్ చిన్నపాటి వర్షానికి ప్రాంగణమంతా బురదమయం అయిపోయి నడవడానికి కూడ వీలులేని అధ్వానపరిస్థితుల్లో ఉంది. నీరు నిల్వ ఉండడంతో దుర్వాసనతో ప్రయాణికులు, పాదాచారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో పందుల బెడద అధికంగా ఉంది. చిన్నారులు నడిచివెళ్తున్నా వారి చేతిలోనుంచి తినే ఆహారాన్ని సైతం పందులు లాక్కుకొని వెళ్లడం విశేషం. నంద్యాల బస్టాండ్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. మరుగుదోడ్ల నిర్వహణలో పర్యవేక్షణ లేకపోవడంతో ఒక్కొక్కరి నుంచి రూ. 10ల నుంచి రూ.20ల వరకు అధిక సొమ్ము వసూలు చేస్తున్నప్పటికి ఏ అధికారి పట్టించుకోకపోవడం విశేషం. బస్టాండ్‌లోని తినుబండారాలు సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికల్లో వచ్చినప్పుడు మాత్రం అధికారులు హడావిడి చేయడం తిరిగి మాములుగా వ్యవహారించడం పరిపాటి అయింది. అర్టీసీ స్థలాలు లీజులకు ఇవ్వాలనే సంకల్పంతో ఒకపత్రికా ప్రకటన ఇచ్చి ఏమి జరిగినది పత్రికలకు తెలపకపోవడం విశేషం. బస్టాండ్ ప్రాంతమంతా వర్షపునీటితో నిండుకున్నప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుదూర ప్రాంతాలకు నంద్యాల మీదుగానే తిరుపతి, చెన్నై, హైదరాబాద్, విజయవాడ వంటి ప్రముఖ నగరాలకు వెళ్తున్న ప్రయాణికులు నంద్యాల బస్టాండ్‌లో ఉన్న పరిస్థితులు చూసి అందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న సైకిల్‌స్టాండ్‌లపై, షాపులపై, హోటల్స్‌పై కూల్‌డ్రింక్స్ షాపులపై పలురకాల దుకాణాలపై వస్తున్న ఆదాయం అభివృద్ధి ఖర్చుచేయకపోవడం ప్రయాణికులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న సంఘటనలపై అసిస్టెంటు డిపో మేనేజర్ నాయుడును ప్రభాతవార్త వివరణ అడగ్గా బస్టాండ్ ప్రాంగణంలో నీటి నిల్వలేకుండా చేసేందుకు పందుల బెడదలేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటామని మరుగుదొడ్లలో అధిక వసూలుపై ఫిర్యాదులు వస్తున్నాయని ఉన్నతాధికారులకు వివరణ కోసం పంపామని వారిని మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని బస్టాండ్ ప్రాంగణంలో అపరిశుభ్రత లేకుండా వస్తువులు అధికరేట్లకు అమ్మకుండా చర్యలు తీసుకంటామని ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

**మంత్రాలయం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రలో భాగంగా చేస్తున్న పాదయాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏపిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక భూరమణ కళ్యాణ మండపంలో నియోజకవర్గ ఇంఛార్జ్ బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వంలో ప్రజల నిత్యవసర సరుకుల ధరలు అధికంగా పెరిగాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ సామాన్యులను నిలువునా ప్రధానమంత్రి ముంచుతున్నాడని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్ర దేశంకోసం, ప్రజల కోసం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పాదయాత్రకు బిజెపి తప్ప అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. ఈ నెల 20న నందవరం మండలం ధర్మాపురం టోల్‌గేట్ నుండి కల్లుదేవకుంట గ్రామం వరకు రాహుల్‌గాంధీ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 21న మంత్రాలయం, మాధవరం మీదుగా కర్ణాటకలోకి వెళుతుందన్నారు. ఈ పాదయాత్రలో రాహుల్‌గాంధీకి సమస్యలపై రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వాలనిసూచించారు. అనంతరం జోడో రథయాత్రను రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు, రాజు , సుంకన్న, గోపిస్వామి, దామోదర్‌రెడ్డి, రచ్చుమర్రి గోవింద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు శైలజానాథ్(

## భయం గుప్పెట్లో లోతుట్టు గ్రామాలు

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు హెచ్చరిక



**కోవెలకుంట్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** బంగాళాఖాతములో ఏర్పడిన అల్ప పాదన ప్రభావముతో ఎగువ ప్రాంతములో కురిసిన బారీ కుండ పోత వర్షాలకు కుందు నది ఉగ్రరూపము దాల్చిచడము జరిగింది. దీనితో సాక్షత్తు జిల్లా కలెక్టరు నంద్యాల వద్ద కుందూను పరిశీలించి అలర్టుగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. గత 8 రోజులుగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఎగువను కురిసిన వర్షాలకు వెలుగోడు బ్యాలెన్సు రిజర్వాయరు నుండి దిగువకు స్పిల్వేకు యస్‌అర్‌బిసి ద్వారా నీటిని దిగువకు వదలడము అవి కుందూలోకి చేరడము జరిగింది. దీనితో నంద్యాల జిల్లాలో పాటు కడప జిల్లాలోని కొన్ని గ్రామాలో బిక్కు బిక్కు మంటున్నాయి. ముఖ్యంగా కుందూ పరివాహక మండలాలైన బండిఅత్మకూరు, నంద్యాల, గోస్పాడు, కోవెలకుంట్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, మండాలతో పాటు కడప జిల్లాలోని చాలా గ్రామాల్లో కుందూ పరివాహక ప్రాంతము ఉంది ముఖ్యంగా కోవెలకుంట్ల మండలంలోని యం.గోవిందిన్నె, లింగాల, వల్లంపాడు ,భీముని పాడు, కంపమల్ల, కలుగొట్ల, జోలదోరాశి, గోస్పాడు మండలంలోని తెల్లపురి, మద్దూరు. తోగచేడు, దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు, ఉయ్యాలవాడ మండలంలోని హరివరము, నర్సిపల్లె, మాయలూరు., రూపగుడి, ఉయ్యాలవాడ, పెద్దయమ్మనూరు, కాకరవాడ, అల్లూరు, గ్రామాలు కుందూకు అతి చేరువలో ఉన్నాయి. దీనితో అక్కడి రైతులు కుందూను అనుసందానముగా పంటలు పండించుకుంటున్నారు. కుందూ ఉగ్రరూపముదాల్చడముతో సాగు చేసిన వరి, మిరప పత్తి పంటలు కుందూ పాలు కావడము జరిగింది. వెలుగోడు రిజర్వాయరు నుండి వరద నీరు గంట గంటకు పెరుగుతుండముతో ఈ గ్రామాల ప్రజలకు భయాందోలన చెందతున్నారు. దీనికితో తోడు కలెక్టరు అప్రమత్తంగా ఉండాలని అదేశాలు జారీ చేయడముతో ప్రజలకు బిక్కు బిక్కు మంటు కాలం వెల్ల దీస్తున్నారు. కుందు ఉధృతానికి నంద్యాల బనగానపల్లె మీదు రాక పోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. టంగుటూరు వద్ద ఉన్న వంతెన వరద నీరు ఉధృతంగా ప్రవహించడము జరిగింది దీనితో అకడికి రాక పోకలు బంద్ అయ్యాయి. అలాగే కోవెలకుంట్ల నుండి వెల్లు పలు రూట్లకు బస్సులను కూడా బంద్ చేశారు.

## వర్షంలో కూడా గడప గడపలో కాటసాని



జగనన్న అందించిన సహాయాలను చూపిస్తున్న కాటసాని

**గుంజలపాడు(కోవెలకుంట్ల), అక్టోబరు 7, ప్రభాతవార్త :** జనానికి మంచి చేయాలనే వారికి కావల్సిన పనులు చేయాలనే తపన ఉంటే వర్షము కాదుకదా పిడుగులు కూడా సేవ ముందు దిగదడిపే అనే దానిని యంయల్ఏ కాటసానిరామిరెడ్డి నిరూపించారు. శుక్రవారము సాయంత్రము కోవెలకుంట్ల మండలంలోని గుంజలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమము ఉంటుందని ప్రకటించారు. అయితే సాయంత్రము అదే సమయానికి కుండ పోతగా వర్షము కురువడము మొదలు పెట్టింది. సహజంగా వర్షము వస్తే రాజకీయ నాయకుల దర్జాగా ఇంట్లో కూర్చుకుని మరొక రోజుకు అ కార్యక్రమము వాయిదా వేసుకుంటారు. కాని అలాంటి నాయకుల్లా కాకుండా యంయల్ఏ కాటసాని. రామిరెడ్డి వర్షాని కూడా లెక్కడ చేయకుండా గుంజలపాడులో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించారు. గ్రామంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన పిదప ఎంత మందికి నవరత్నాలు అందాయి అలాగే చేయూత ఎంత మందికి వచ్చింది. అలాగే చేనేత వారికి సహాయం అందిందా లేదా అంటు ప్రతి ఒక్కరిని పలుకరిస్తు అదికారులు వెంట పట్టుకుని తిరగడము జరిగింది. అందుకే సేవ చేయాలనే తపన ఉంటే పిడుగులు, పడ్డా అవి సేవ ముందు ఏమీ చెయ్యవని నిరూపించారు. ఈకార్యక్రమంలో సర్పంచు ముక్కమల్ల రజనీ, మండల పార్టీ అద్యక్షులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి ముక్కమల్ల రామసుబ్బారెడ్డి బివినాగార్జునరెడ్డి, కోవెలకుంట్ల ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి మాజీ సర్పంచు శేయనారెడ్డి, దాదురామసుబ్బారెడ్డి, భీమునిపాడు వీరారెడ్డి, కంపమల్ల సర్పంచు లోకేష్‌రెడ్డి, యంపిడిఓ మహమ్మద్‌దౌలా, ఎడిఎ నిరంజన్, తహశీలుదారు పుష్పకుమారి, ఈఓపిర్డి రాదిక, ఇతర శాఖల అదికారు పాల్గొన్నారు.

## వంద పడకల వైద్యశాలను పూర్తిచేయండి



నిలిచిపోయిన వైద్యశాల నిర్మణం చూపిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు అక్టోబర్ 07 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరుకు ఎంతో మంది మంత్రులు వస్తున్నారు పోతున్నారు కాని ఇక్కడ ఉన్న సమస్యలు వారికి కనపడడము లేదని వందపడకల వైద్యశాలకు శకుస్థాపన చేసి రెండళ్లయిన పూర్తి కావడం లేదని బిజేపి ఇంచార్జి కెఆర్ మురహరి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి ఇక్కడ నిలించి పోయిన పనులు గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా విలేకర్ల సమావేశంలో కేఆర్ మురహరి రెడ్డి మాట్లాడుతూ మంత్రులు వచ్చారు అర్బన్ వైద్యశాలను ప్రారభించారు కాని ఎమ్మిగనూరు వైద్యశాలకు ముఖ్యమైనది వందపడకల వైద్యశాల కావాలి కాని అర్బన్ సెంటర్ కాదని కాం ట్రాక్టర్‌కు పనులు అప్పచెప్పి ఇప్పడు డిసెంబర్ లోపు ప్రారంభం కావాలి కాని కాంట్రాక్టర్ పనులు వదిలిపోవడంతో ఇప్పటి వరకు కట్టిన నిర్మాణం మొత్తం నాశానం అవుతుందన్నారు. వందపకల వైద్యశాల పూర్తి అయితే ఇక్కడ డాక్టర్ సంఖ్య పెరిగి కర్నూలుకు రోగులు పోకుండా ఇక్కడ వైద్యం పేద ప్రజలకు అందుతుందన్నారు. కోంతమంది సెంటిలర్లు కోరకు పనులు నిలిపి వేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయిని కేంద్రము నాబోర్డ్ స్కీం కింద నిధులను వేస్తే ఇంతవరకు వాటిని పూర్తి చేయలేదని ఈ నిధులు ఎమి చేశారని ప్రశ్నంచారు. అదేవిధంగా ఇప్పడు ఉన్న వైద్యశాలలో డాక్టర్ల, నర్సులు కొరత ఉండడము వల్ల రోగులు ప్రవెట్ వైద్యశాలకు వెళ్లుతున్నారని వెంటేనే జిల్లా అధికారులు స్పందించి సిబ్బందిని ఏర్పటు చేయాలని ఈవిషయముపై కేంద్ర నాయకులుతో చర్చించి పనులు జరిగే విధంగా చూస్తమని తెలిపారు. ఈకార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బిఎల్ నారయణ, భారతమ్మ, నాయకులు సుదానాయుడు, వెంకటేష్, రామాంజి, ఆఫ్రిది, భీమేష్, ఓబులేసునాయుడు, అయ్యప్ప రెడ్డి, ఈరమ్మ, లక్ష్మి, లోకేష్, శ్రీపాద, విక్రమ్‌లు తదితరులు పాల్గోన్నారు.

## మౌలిక వసతులను కల్పిస్తాం

– 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, అక్టోబర్07, ప్రభాతవార్త ;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 42 వార్డుల పరిధిలో ప్రజలకు అవసరమైన రోడ్లు, కాలువలు, తాగునీటి వసతి, వీధిలైట్లు, కల్వర్టుల నిర్మాణం తదితర మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కొక్క వార్డు సచివాలయానికి రూ.20 లక్షలు విడుదల చేసిందని తెలిపారు. ఆ నిధులతో వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. శుక్రవారం పట్టణంలోని 1వ వార్డు కోట వీరభద్రస్వామి ఏరియా, శ్రీ మంగర ఆంజనేయస్వామి ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే 210 గడపలను సందర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా ఏయే కుటుంబానికి ఏ మేరకు లబ్ధి పొందారో బుక్‌లెట్‌ను చూపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. లోతట్టు ప్రాంతమైన ఆంజనేయస్వామి ఏరియాలో చిన్నపాటి వర్షం కురిసినా వరదనీరు, మురుగునీరు నిల్వ చేరి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గరుడాద్రి దత్తాత్రేయశర్మ, మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు, కాలువలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షుడు బి.దేవా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోయశాంత, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, గౌస్, ఏఈ సంతోష్, సచివాలయం సిబ్బంది, వార్డు మాజీ కౌన్సిలర్ సుధాకర్, కౌన్సిలర్ చిన్న చలపతి, కిషోర్, ఫయాజ్, ఆనంద్, మల్లి, సురేష్, రామంజి, తాయన్న, పూలతోట రాముడు, బ్యాంకు మల్లి పాల్గొన్నారు.

## టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడిని సన్మానించిన పార్టీ శ్రేణులు



ఎర్రమల్ల నాయుడుని సన్మానిస్తున్న టీడీపీ శ్రేణులు

**బేతంచెర్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైన ముద్దవరం ఎర్రమల్ల నాయుడుని బేతంచెర్ల టీడీపీ కార్యాలయం నందు శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు దుశ్శాలువలు, పూలమాలతో సన్మానించాయి. ఈ సందర్భంగా ఎర్రమల్ల నాయుడు మాట్లాడుతూ టీడీపీలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పదవులు కట్టబెట్టడం జరుగుతుందని పార్టీ కోసం ప్రతిఒక్కరం పనిచేసి విజయపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. ముందుగా మండలంలోని టీడీపీ నాయకులను ఎర్రమల్ల నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో బీసీ నాయకులు రామకృష్ణ, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి, బుగ్గన ప్రసన్న లక్ష్మి, పోలూరు రాఘవరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, సిమెంట్‌నగర్ రాముడు తదితరులు

## నిరుపేదలను ఆదుకోవాలనే నవరత్నాల అమలు : ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



బోగోలులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం...

**వెల్దుర్తి, అక్టోబర్7, ప్రభాతవార్త :** నిరుపేదలకు అన్ని విధాలా ఆదుకోవాలనే నవరత్నాలను అమలు చేస్తున్నామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని బోగోలు గ్రామంలో శుక్రవారం ఆమె గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె గ్రామానికి చేరుకోగానే మేళతాళాలు, పూలు చల్లుతూ, బాణసంచా కాల్చుతూ గ్రామ వైకాపా నాయకులు వెంకటరామిరెడ్డి, కమలాకర్, వైకాపా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ ప్రజాసంక్షేమపథకాల గురించి ప్రజలకు వివరించారు. కరోనా కష్టకాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) వెనుకడుగు వేయకుండా ప్రతి హామీని నెరవేరుస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలను అందించారన్నారు. నేడు అమరావతిపై తెదేపా నాయకులు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. జగనన్న వికేంద్రికరణతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మూడు రాజధానుల అంశం తీసుకువచ్చారన్నారు. అయితే చంద్రబాబునాయుడు కేవలం ఒకే ప్రాంతం వైపే మాట్లాడడం విచారకరమన్నారు. దీన్ని బట్టి చూస్తే అతని బంధువులు, తెదేపా నాయకులు అమరావతి చుట్టూ ఉన్నారని వారి ఆస్తులను పెంచుకునేందుకే ఈ తంతుకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి సాహసం జగనన్న చేశాడని ఇప్పటివరకుఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. అక్కచెల్లెమ్మలు, యువత, విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడకూడదని వారి అభివృద్ధికై సంక్షేమపథకాలు అమలు చేసి వారి బ్యాంక్ ఖాతాల్లో నగదును వేయడం జరుగుతుందన్నారు. పుట్టుక మొదలుకొని చనిపోయే దాకా ఉపయోగపడే పథకాలను వైకాపా ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమవుదాం

: రేపటి వాల్మీకి జయంతికి పిలుపు : పెద్దఎత్తున తరలిరావాలన్న నేతలు



మాట్లాడుతున్న సీనియర్ అడ్వకేట్ భాస్కర్‌నాయుడు

**డోన్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** వాల్మీకి జయంతి రోజైన ఈనెల 9వతేదీ ఆదివారం డోన్ పట్టణంలో నిర్వహించే వాల్మీకుల ఐక్య సమ్మేళనానికి పెద్దఎత్తున తరలిరావాలని ఐక్యవాల్మీకి పోరాట సమితి రాష్ట్ర నాయకులు, సీనియర్ అడ్వకేట్ శీలం భాస్కర్‌నాయుడు పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం జయంతిని పురస్కరించుకుని ఏర్పాట్లపై సంఘం ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈమేరకు జరిగిన ప్రెస్‌మీట్‌లో భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ ఆదివారం ఉదయం వాల్మీకి విగ్రహం ప్రాంగణంలో పెద్దఎత్తున జయంతి సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంతో వెనకబడిన బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, జయంతిని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పండగగా గుర్తించడం అభినందనీయమని రాబోయే రోజుల్లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే బావితరాల భవిష్యత్ ఎంతో బాగుంటుందని అన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు ప్రతి వాల్మీకి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జయంతి సభకు ప్రతి వాల్మీకి తరలివచ్చి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాల్మీకి న్యాయవాదులు క్రిష్ణమూర్తి, పి శివరామక్రిష్ణ, వాల్మీకి సంఘం నాయకులు ఆర్మీ రామయ్య, మేకల నాగరాజు, పూల శ్రీను, మల్లెంపల్లి ఆనంద్, ఉడుములపాడు నాగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'బెలుం గ్రామంలో తీవ్ర విషాదం ..'

– విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి ..



మృతి చెందిన చెన్నయ్య

**కొలిమిగుండ్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండలంలోని బెలుం గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం సాయంత్రం తీవ్ర విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చెన్నయ్య(41) మిద్దెపై విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా, అప్పటికే స్లాబ్‌పైన వున్న నీటి కారణంగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో తీవ్ర గాయాలతో చెన్నయ్య మృతి చెందాడు. అప్పటి వరకు తమతో పాటు ఇంట్లో వున్న వ్యక్తి ఒక్కసారిగా విగత జీవిగా తమ కళ్లముందు పడివుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగి పోయారు. చెన్నయ్యకు భార్య ఇరువురు పిల్లలు వున్నారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అధికారులు అవినీతి కోరల్లో చిక్కుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దు

– వైసీపీ అవినీతి పాలనకు అధికారులు వత్తాసు

**నంద్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జిల్లాలో ఏ కార్యాలయంలో చూసినా అవినీతి తాండవిస్తుంది. పాలకులు చెప్పినట్టుగా నడుచుకోవడంతో అవినీతి కోరల్లో చిక్కుకొని మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లాలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని టిడిపి రాష్ట్ర ఎసీసెల్ అధికారప్రతినిధి మద్దికెర కైలాస్ పేర్కొన్నారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు అఫీసుల సమాయానికి రాకపోవడంతో సామాన్యప్రజలు పలుమార్లు కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని అరోపించారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తు ఇంటిదగ్గరకే ఫైల్స్‌ను కూడ ఎత్తుకుపోయి వారు చెప్పిన విధంగా అటలాడుతున్న అదికారులకు ప్రజలు తగిన సమయంలో బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారిగా ఉండమని ప్రజాసౌకర్యం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని ఉద్యోగులకు నియమనిబంధనలున్నప్పటికి అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. పేదప్రజలను కార్యాలయాల చుట్టు తిప్పుకుంటూ కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ప్రతికార్యాలయంలో గోడలను అడిగితే ప్రజల కన్నీటి గాధలు కథకథలుగా చెబుతాయన్నారు. ఎపిడిఓ, రెవిన్యూ, పోలీస్ స్టేషన్ల చుట్టు ప్రజలు తిరుగుతున్నారని వారి సమస్యలు పరిస్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యురాలు సుబ్బరత్నమ్మ మృతి



**పత్తికొండ, అక్టోబర్7, ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు సుబ్బరత్నమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాల మేరకు సుబ్బరత్నమ్మ 1985 మార్చి 11న పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. పత్తికొండ ఎమ్మెల్యేగా ఉన్న సుబ్బరత్నమ్మ భర్త మహబల్లేశ్వర గుప్త 1985 ఏప్రిల్ 27న పత్తికొండ పట్టణంలో శ్రీ కన్యాకపరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద రాజకీయ ప్రత్యర్థులు బాంబులతో దాడిచేసి వేటకొడవళ్లతో దారుణంగా హత్య చేశారు. దీంతో పత్తికొండ ఎమ్మెల్యేగా సుబ్బరత్నమ్మ ఎమ్మెల్యేగా పోటీచేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈమెకు పత్తికొండ వాసులతో మంచి స్నేహసంబంధాలు ఉన్నాయి. కర్నాటలోని శివమొగ్గలో ఆమె అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. ఆమె అంత్యక్రియల్లో పత్తికొండ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.